





ఏర్పేడు: ఎరికలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, ఏర్పేడు: పూజలు చేస్తున్న సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, సత్యవేడు వేంకటేశ్వరస్వామి ఆలయంలో.., నాగలాపురంలో.., ఆంజనేయస్వామి ఆలయంలో..

క్లుప్తంగా

రేబిస్‌తో అప్రమత్తత అవసరం



రేబిస్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

సత్యవేడు: కుక్క కరిస్తే మనిషికి రేబిస్ వ్యాధి సోకే ప్రమాదం ఉందని డాక్టర్ గుణశేఖర్ అన్నారు. శనివారం దాసుకుప్పం పీహెచ్‌సీ పరిధిలో డాక్టర్లు, సిబ్బంది కలసి రేబిస్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీహెచ్‌ఓ సుబ్రమణ్యం, సూపర్‌వైజర్ వి.నాగజ్యోతి, సిబ్బంది పార్వతి, భార్గవి, మురళి, భానుమతి పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుంటే చర్యలు

నాగలాపురం: డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వద్ద సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించారు. ఆసమయంలో కొంతమంది మైనర్ విద్యార్థులు నడిపిన వాహనాలను పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం విద్యార్థులు తల్లితండ్రులను స్టేషన్‌కు పిలిపించి వారికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

ఆలయంలో 'సంప్రదాయ' బోర్డు



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం సంప్రదాయ వస్త్రధారణపై ఇన్‌చార్జి ఈవో చంద్రశేఖర్ ఆజాద్ ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేశారు. ఆలయంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సంప్రదాయ వస్త్రధారణతో ఉండాలని నిబంధన అమలు చేశారు. ఇక నుంచి భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి సహకరించాలని ఆయన బోర్డులను ఏర్పాటు చేశారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఈ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.

శనీశ్వరస్వామికి తైలాభిషేకం



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం ఆగమోక్తంగా తైలాభిషేకం నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

మత్తుకు బానిసలు కావొద్దు

ఏర్పేడు: మత్తుకు బానిసలు కావొద్దని పాపానాయుడుపేట మత్తుబానిసల పునరావాస కేంద్రం కౌన్సిలర్ శబరీదేవి అన్నారు. మండలంలోని బండారుపల్లి హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు మత్తుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శబరీదేవి మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలను అలవాటు చేసుకోరాదని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వారి జీవితాలు నాశనమవుతాయని సూచించారు. పాపానాయుడుపేట మత్తు బానిసల పునరావాస కేంద్రంలో మత్తు బానిసలకు ఉచితంగా కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నిర్మల్‌కుమార్, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, గుణశేఖర్‌రెడ్డి, ద్వారకానాథ్ రెడ్డి, ఉమామహేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐటీయూ మండల కన్వీనర్‌గా వెంకటేష్



శ్రీకాళహస్తి: సీఐటీయూ మండల కన్వీనర్‌గా కావేరిపాకం వెంకటేష్ నియమితులయ్యారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్యభవన్‌లో శనివారం సీఐటీయూ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. కన్వీనర్‌గా వెంకటేష్, కో–కన్వీనర్‌గా మనోహర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసంఘటిత రంగ కార్మికులను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో పెనగడం గురవయ్య, గంధం మణి తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు పరిశ్రమ సందర్శన



వరదయ్యపాళెం: మండల కేంద్రంలోని హైస్కూల్‌కు చెందిన బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) పరిధిలో ఉన్న 9, 10 తరగతుల విద్యార్థులు సత్యవేడు మండలంలోని మదనంజేరి సమీపంలో గల బీఎల్ఎం విష్ణుచక్ర సిమెంట్ పరిశ్రమను శనివారం సందర్శించారు. బీఐఎస్ విజయవాడ రీజనల్ మేనేజర్ కృష్ణవీర్, పాఠశాల హెచ్ఎం రమణయ్య, బీఐఎస్ వరదయ్యపాళెం ఇన్‌చార్జ్ మేఘనాథ్, పీడీ బందిల కుమార్, ఉపాధ్యాయులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిమెంటు పరిశ్రమ మేనేజర్ నవనీత్ కన్నన్ సిమెంటు తయారీకి అవసరమైన ముడి సరుకులు, తయారయ్యే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు గురవయ్య, లత, భువనేశ్వరి పాల్గొన్నారు.

బాబూ.. లడ్డూతో రాజకీయం వద్దు

- చంద్రబాబు పాపాల ప్రక్షాళనకే ఈ పూజలు
- తొండమాన్ పురంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి




శ్రీకాళహస్తి : పూజ సామగ్రితో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, నారాయణవనం: సొరకాయలస్వామి ఆలయంలో రాజేష్, వైఎస్సార్‌సీపీ నేతలు

శ్రీకాళహస్తి రూరల్: ''చంద్రబాబుకు చేతులెత్తి నమస్కరిస్తున్నా.. కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని రాజకీయాల్లోకి లాగొద్దు.'' అని మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కోరారు. శ్రీకాళహస్తి మండలంలోని తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ దేవాలయమైన తొండమాన్ పురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు వైకాపా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఈ పూజల్లో పాల్గొన్నారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఎంతో ప్రీతిపాత్రమైన లడ్డూతో రాజకీయం చేయడం చంద్రబాబుకు తగదని హితవు పలికారు. నెయ్యి కల్తీ అయిందని అబద్ధాలు చెప్పి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్న వారు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ప్రస్తుతం కూటమి సర్కారు చేస్తున్న అబద్ధపు ప్రచారం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు చేసే నీచ రాజకీయాలకు శ్రీవారి ఆగ్రహం ప్రజలపై పడకుండా ఉండేందుకు భగవంతుడిని ప్రార్థించామన్నారు. ప్రభుత్వం చెప్పినట్లు పనిచేసే సిట్ విచారణ వద్దని వెంకటేశ్వర స్వామి వారికి కీర్తి ప్రతిష్టలను కాపాడేవిధంగా సీబీఐ విచారణ లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిగేలా కేంద్రం ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హేమ భూషణ్ రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, ఎంపీపీ సంపూర్ణమ్మ, కొల్లూరు హరి నాయుడు, శరవణ, కొత్తపాటి శ్రీనివాసుల రెడ్డి, ఆషా కిరణ్, మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, పాసల కృష్ణయ్య, హరి, పెరుమాళ్, గణేష్, మధు రెడ్డి, ఆర్ట్ మణి, కందాటి ఈశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, మధుమోహన్, శంకరయ్య గౌడ్, వెంకటేశ్వర్లు, మొదుమూడి రవి, రాజ్యలక్ష్మి, వెంకటసుబ్బయ్య, ఏర్పేడు శివ, చంగల్ రాయులు, అంకయ్య, హరి, వెళ్లూరు రమేష్, కుమార్, లోకేష్, రవి పాల్గొన్నారు.

పాపాల ప్రక్షాళన కోసం పూజలు

ఏర్పేడు: తిరుమల వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారంపై అసత్యాలు పలికి స్వామివారి కీర్తి ప్రతిష్టలు దిగజార్చిన సీఎం చంద్రబాబునాయుడు పాపాల ప్రక్షాళన కోసం మండలంలోని పలు ఆలయాల్లో శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు పూజలు చేశారు. రావిళ్లవారికండ్రిగ ఎరికలింగేశ్వర స్వామి ఆలయంలో వైఎస్సార్ సీపీ మాజీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి, మండల అధికార ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి, ఏర్పేడు పల్లెవీధి వెంకటేశ్వర స్వామి ఆలయంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, సర్పంచ్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని మొక్కుకున్నారు.

ఈశ్వరాలయంలో..

సత్యవేడు: చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు ఏడుకొండలస్వామి అంటూ సత్యవేడు వైఎస్సార్‌సీపీ నేతలు జిల్లా కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఇరుగుళంలోని ఈశ్వరాలయంలో, మండల కన్వీనర్ కె.సుశీల్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు రమేష్, గోవిందస్వామి, శ్రీనివాసులురెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి, పళని, ఢిల్లీబాబు యాదవ్, సర్పంచ్ శేఖర్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేదనారాయణ స్వామి ఆలయంలో..

నాగలాపురం: మండల అధ్యక్షుడు అపరంజిరాజు ఆధ్వర్యంలో శ్రీ వేదనారాయణస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదొరై, ఉప సర్పంచ్ సునీత, నేతలు ఉదయ్‌కుమార్, హరిబాబు, కులశేఖర్‌రెడ్డి, దేశన్, దొరవేలు పాల్గొన్నారు. పిచ్చాటూరు మండల మాజీ కన్వీనర్ హరిచంద్రారెడ్డి సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు చలపతిరాజు, రమేష్‌రాజు, సుబ్రమణ్యం రెడ్డి, తొప్పయ్య, సూరిబాబురెడ్డి పాల్గొన్నారు.

పాప ప్రక్షాళన పూజలు

బుచ్చినాయుడుకండ్రిగ: చంద్రబాబు చేస్తున్న అపకీర్తి, అపచారాలు, పాపాల నుంచి ప్రక్షాళన చేయాలని దేవాలయాల్లో పూజలు చేస్తున్నట్లు సత్యవేడు నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ వేలూరి రాకేష్ తెలిపారు. శనివారం ఆయన నాయకులతో కలసి బుచ్చినాయుడు కండ్రిగలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామికి పూజలు చేశారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు మణినాయుడు, రవిరెడ్డి, ఉగ్గుమూడిగురునాథం, నేతలు అజయ్‌కుమార్‌రెడ్డి, జయచంద్రనాయుడు, కోటేశ్వరరావు, సముద్రాల అశోక్, మునిరత్నంనాయుడు, కిరణ్‌యాదవ్, దేవాదాసురెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా కంచనపుత్తూరులోని ఆంజనేయస్వామి దేవాలయంలో జిల్లా వైఎస్సార్‌సీపీ నేత గెడితొట్టిగురవయ్య, సర్పంచ్ స్వప్న, నాయకులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అదేవిధంగా పుత్తేరి, పచ్చాలమ్మ దేవాలయాల్లో పూజలు చేశారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో..

పిచ్చాటూరు(నారాయణవనం): పిచ్చాటూరు మండల వైస్సార్‌సీపీ నేతలు మాజీ మండల కన్వీనర్ హరిశ్చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రాజగోపాలపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 కొబ్బరికాయలను ధ్వజస్తంభం వద్ద కొట్టి తిరుమల పవిత్రతకు భంగం కలగకుండా చూడాలని ప్రార్థించారు. నేతలు భూపతి, రోసురెడ్డి, వెలు, మునిరాజారెడ్డి, సతీష్, సురేష్, రాజగోపాల్‌రెడ్డి, ఆర్ఎస్ రాజు, బాలాజీ, భూపతి పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: స్థానిక వైఎస్సార్‌సీపీ శ్రేణులు వివిధ ఆలయాల్లో పాపప్రక్షాలన పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, తిలక్‌బాబు, మండల ప్రచార కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, మండల యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్, సర్పంచులు దుడ్డువేణు, సాయిరెడ్డి, ఉపసర్పంచ్ మహేంద్ర, నియోజకవర్గ సోషల్ మీడియా కో–కన్వీనర్ శోభన్ యాదవ్, నేతలు శివాయాదవ్, గిరిరెడ్డి, సునీల్ పాల్గొన్నారు.

కేవీబీపురం మండలంలో..:

కాళంగిలోని వేంకటేశ్వరస్వామి, కేవీబీపురంలోని సాయిబాబా ఆలయంలో మండల పార్టీ అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పాపప్రక్షాలన పూజలు నిర్వహించారు. ఎంపీపీ మునిలక్ష్మి, మాజీ డైరెక్టర్ వసంతలాల్‌బాబు యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ వర్మ, నేతలు గిరిబాబు, అయ్యప్ప, అరుణ్, మాజీ జెడ్పీటీసీ డేవిడ్ పాల్గొన్నారు.

శ్రీవారే బాబు కళ్లు తెరిపించాలి

–సత్యవేడు ఇన్‌చార్జి నూకతోటి రాజేష్

నారాయణవనం: తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారని అపవాదు వేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన చంద్రబాబుకు స్వామివారే మరోమారు కళ్లుతెరిపించాలని సత్యవేడు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి నూకతోటి రాజేష్ అన్నారు. శనివారం మండల నేతలతో కలసి రాజేష్ స్థానిక పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు ఆంజనేయస్వామి, సొరకాయల స్వామి ఆలయాలను దర్శించుకుని తిరుమలకు ఆపాదించిన అపవిత్రను రూపుమాపాలని అర్చనలు చేశారు. వేంకటేశ్వరస్వామి ఆలయ ధ్వజస్తంభం వద్ద పార్టీ శ్రేణులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాజేష్ మీడియాతో మాట్లాడుతూ తిరుమల మలయప్పనే కూటమి ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతారని రాజేష్ అన్నారు. పార్టీ మండల కన్వీనర్ సొరకాయలు, నేతలు బీరేంద్రవర్మ, భానుప్రకాష్, అన్నాదొరై, కిరణ్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, దొరైరాజ్, గురుస్వామి, హేమచంద్రారెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, తిరువేంగడం, పీజీ బాబు, అశోక్, సర్పంచ్‌లు సాయిరవి, సుబ్రమణ్యంరెడ్డి, నాగూరు, మురళి, ఎంపీటీసీలు రవి, శంకరయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.








బుచ్చినాయుడుకండ్రిగ ఆలయంలో.. కంచనపుత్తూరులో.. పిచ్చాటూరు మండలంలో.., వరదయ్యపాళెం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో.., పాండూరు జ్యోతీశ్వరాలయంలో.., కేవీబీపురం: సాయిబాబా ఆలయంలో..

గుర్రం జాషువాకు ఘన నివాళి



మాట్లాడుతున్న అధ్యాపకులు రాజేంద్రుడు



జాషువా చిత్రపటం వద్ద ఉపాధ్యాయుల నివాళి

శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శనివారం గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ ఎం.శ్రీలత మాట్లాడుతూ గుర్రం జాషువా జీవిత చరిత్ర, రచనలను వివరించారు. ఆయన రచనలు భవిష్యత్తు తరాలకు ఎంతో ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంక్రాంతి రాజేంద్రుడు పాల్గొన్నారు. పట్టణంలోని మహిళల డిగ్రీ కళాశాలలో కూడా గుర్రం జాషువా జయంతి వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపల్ బి.రాజశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: సామాజిక ప్రయోజనాల కోసం ప్రజల్లో తన రచనల ద్వారా చైతన్యాన్ని రగిల్చిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యువశ్రీమురళి అన్నారు. శనివారం గుర్రం జాషువా జయంతిని కల్లివెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు. హెచ్ఎం రూపేష్‌కుమార్, ఉపాధ్యాయు లు సురేష్‌బాబు, ప్రసాద్, వేణుగోపాల్, మాధవీలత, లక్ష్మయ్య, దేవేంద్ర, జగన్నాథం, దాసు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు



అంబేడ్కర్ కూడలి వద్ద నివాళులర్పిస్తున్న ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు

శ్రీకాళహస్తి: పట్టణంలో విప్లవ వీరుడు భగత్‌సింగ్ జయంతి వేడుకలను పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో సీఐటీయూ నాయకులు ఘనంగా నిర్వహించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, గురవయ్య, వెంకటేష్, కుమార్, అన్వర్‌బాషా, గురవయ్య పాల్గొన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ కూడలి వద్ద ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కత్తి రవి, కోగిలి ముని తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం



ఏకాదశి ఉత్సవంలో కల్యాణ వెంకన్న

నారాయణవనం: తమిళ పెరటాశి రెండవ శనివారం కావడంతో పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఉదయం నుండి రాత్రి ఏకాంత సేవ వరకు భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ధ్వజస్తంభం వద్ద పిండి దీపాలు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం అర్చకులు తిరుచ్చి వాహనంపై శ్రీదేవీ, భూదేవీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామిని అధిష్ఠింపజేసి, సుగంధ పుష్పమాలికతో, స్వర్ణాభరణాలను అలంకరించారు. మాడవీధుల్లో విహరించిన ఉత్సవర్లకు భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.



దర్శనం కోసం క్యూలో భక్తులు

రాష్ట్ర స్థాయి పోటీలకు పల్లం విద్యార్థి



విద్యార్థి నిరంజన్‌తో ప్రధానోపాధ్యాయుడు ఆనంద్, ఉపాధ్యాయులు

ఏర్పేడు: మండలంలోని పల్లం హైస్కూల్లో విద్యార్థి రాష్ట్ర స్థాయి అండర్–19 జూడో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ శనివారం తెలిపారు. తిరుపతి శ్రీనివాస క్రీడా సముదాయంలో శుక్రవారం అండర్–19 జూడో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో పల్లం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నిరంజన్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వెల్లడించారు. నిరంజన్ అక్టోబరు 3న తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు హాజరుకానున్నట్లు చెప్పారు. విద్యార్థిని ఉపాధ్యాయులు పుష్పవాణి, సోమశేఖర్ రాజు అభినందించారు.

అమరులకు నివాళి



అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని గుండెలుగుంట ఉన్నత పాఠశాలలో శనివారం విప్లవ వీరుడు భగత్ సింగ్, కవి గుర్రం జాషువా జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి విద్యార్థులు నివాళులర్పించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి చెంచయ్య భగత్ సింగ్ ప్రాణ త్యాగం, గుర్రం జాషువా గారి రచనలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య, మస్తాన్ రావు, శ్రీకర్ ఢిల్లీ బా బు, మునీశ్వర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

దర్గాలో గజల్ శ్రీనివాస్



గజల్ శ్రీనివాస్‌కు జ్ఞాపికను అందజేస్తున్న దర్గా నిర్వాహకులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న ఉరుసు గంధోత్సవంలో భాగంగా శనివారం హ్యాట్రిక్ గిన్నిస్ రికార్డు పొందిన గజల్ శ్రీనివాస్ దర్గాను సందర్శించారు. ఆయనకు నిర్వాహకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్గాలో ప్రార్థనలు చేశారు. అనంతరం దర్గా ఆవరణంలో ఏర్పాటు చేసిన వేదికపై తన గానంతో గజల్ పాటలతో భక్తుల మనసులను ఆహ్లాదపరిచారు.

ఉన్నత లక్ష్యాలకు చేర్చేది విద్య



విద్యాసామగ్రి అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

బుచ్చినాయుడుకండ్రిగ: పాఠశాలలో చదువుతో పాటు సంస్కారం, విలువలు ఉపాధ్యాయులు నేర్పుతారని వారి అడుగుజాడల్లో నడుస్తూ విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరవచ్చనని శతావధాని ఆముదాల మురళి, అమృత భారతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కల్లివెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాలలో అమృత భారతి ఫౌండేషన్ చిత్తూరు వారి ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న 170 మంది విద్యార్థులకు విద్యా సామగ్రిలో భాగంగా ఒక్కొక్కరికి ఐదు వందల రూపాయలు విలువ చేసే ప్యాడ్, జామెంట్రీ బాక్సు, 5 పెన్నులు, శతక పద్యాలు వ్యక్తిత్వ వికాస పుస్తకాలు ప్రతి విద్యార్థికి అందించారు. ఫౌండేషన్ సభ్యులు పూర్ణిమ, ప్రధానోపాధ్యాయులు రూపేష్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం




లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు, సత్యవేడులో అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో 16 లేఔట్లలో నిర్మిస్తున్న పక్కాగృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పశుసంవర్ధకశాఖ ఏడీ, మండల ప్రత్యేక అధికారి మునిరాజా తెలిపారు. శనివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మన ఇళ్లు..మన గౌరవం కార్యక్రమంలో భాగంగా కుక్కంబాకం గ్రామంలోని జగనన్న లేఔట్‌లోని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. 2025 మార్చి 30, 2025లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని, లేకుంటే బిల్లులు ఆగిపోతాయని తెలిపారు. ఏఓ త్రివిక్రమ్‌రావు, ఏఈ సుబ్రమణ్యం, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, కార్యదర్శులు, హౌసింగ్ సిబ్బంది యుగంధర్, దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వందశాతం ఇళ్లు పూర్తిచేయాలి

సత్యవేడు: ప్రభుత్వ గృహాల నిర్మాణాలకు అనుమతి పొందిన ప్రతి లబ్ధిదారుడు మార్చి 2025లోపు వంద శాతం పూర్తిచేయాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ కోరారు. శనివారం కాళమనాయుడుపేట, కొత్తమారికుప్పం హౌసింగ్ కాలనీల్లో ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ మునిరవికుమార్ కలసి మన ఇళ్లు..మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ టి. జయ, సచివాలయ సెక్రటరీ హరీష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ కీర్తన, త్యాగరాజు, హర్ష పాల్గొన్నారు.

సభ్యుల బహిష్కరణ.. సమావేశం వాయిదా



సమావేశాన్ని బహిష్కరించిన వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ ఇర్ఫాన్

రేణిగుంట: స్థానిక పంచాయతీ సర్వసభ్య సమావేశాన్ని శనివారం సభ్యులు బహిష్కరించడంతో వాయిదా పడింది. రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ నగేష్ అధ్యక్షతన పంచాయతీ బోర్డు సమావేశం నిర్వహించారు. మొత్తం 20 మంది వార్డు సభ్యుల్లో పదిమంది వార్డు సభ్యులు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి బాలసుబ్రమణ్యం రెడ్డి అజెండా అంశాలను చర్చకు తీసుకురావడంతో సభ్యులు అభ్యంతరం తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఎం బుక్ రికార్డులను, అంచనా వివరాలను పూర్తిగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. రేణిగుంటలోని హిందూ శ్మశాన వాటిక సమాధుల నిర్మాణానికి రూ.లక్ష పంచాయతీకి డిపాజిట్ చేయాలన్న అంశాన్ని విరమించుకోవాలని సభ్యులు పట్టుబట్టారు. దీంతో వాగ్వాదం జరిగి ఉప సర్పంచ్ ఇర్ఫాన్‌తో సహా పది మంది సభ్యులు సమావేశాన్ని బహిష్కరించారు.